www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం   తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి — మా అక్షరం-మీ ఆయుధం — తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2   సంచిక -348   మంగళవారం 11 మార్చి 2025   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలంగాణకు నిధుల కోసం

# అవసరమైతే ధర్నా

## : చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని విమర్శ**

**రాష్ట్ర అభివృద్ధి, నిధులపై చర్చకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి**

**కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలన్న ముఖ్యమంత్రి**



**హైదరాబాద్,మార్చి 10ప్రజావినికిడి::** తెలంగాణకు నిధుల విషయంలో అవసరమైతే, సందర్భం వస్తే ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సీఎల్పీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, నిధులపై తాము చర్చకు సిద్ధమని చెప్పారు. ఈ అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. కిషన్ రెడ్డితో చర్చకు తాను, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్ రెడ్డికి, బీజేపీ నాయకులకు సన్మానం చేస్తామని అన్నారు., మిగతాది 2లో...

## ప్రణయ్ హత్య కేసులో

# ఏ2 కు మరణశిక్ష

**ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు మరణశిక్ష విధించిన నల్గొండ కోర్టు**

**అమృతను ప్రేమించి పెళ్లిచేసుకున్న ప్రణయ్**

**2018లో ప్రణయ్ ని హత్య చేయించిన అమృత తండ్రి మారుతిరావు**

**ఏ1గా ఉన్న మారుతిరావు 2020లో ఆత్మహత్య**





నల్గొండ **మార్చి 10ప్రజావినికిడి:**అప్పట్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ రెండో అడిషనల్ సెషన్స్ కోర్టు నేడు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మ కు న్యాయస్థానం తాజాగా మరణశిక్ష విధించింది. సుభాష్ శర్మ బీహార్ కు చెందిన నేరస్తుడు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కాగా, తీర్పు సమయంలో శిక్ష తగ్గించాలని ముద్దాయిలు న్యాయమూర్తిని వేడుకున్నారు. తాము పిల్లలు గలవాళ్లమని,మిగతాది 2లో...

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,మార్చి 10ప్రజావినికిడి::** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ,మిగతాది 2లో...



## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

**- నేడు నామినేషన్ల పరిశీలన**

**- 13 వరకు ఉపసంహరణకు గడువు**

**- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి**

**హైదరాబాద్‌మార్చి 10ప్రజావినికిడి:** రాష్ట్రంలో ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్,శంకర్ నాయక్, విజయశాంతి, సిపిఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. ,మిగతాది 2లో...



## డీలిమిటేషన్‌పై డిఎంకె నిరసన

**పార్లమెంట్ ఆవరణలో ఆందోళన**



**న్యూఢిల్లీ,మార్చి 10ప్రజావినికిడి:** డీలిమిటేషన్ అంశంపై సోమవారం పార్లమెంట్ ఆవరణలో డిఎంకె నిరసన చేపట్టింది. డిఎంకె తిరుచ్చి శివ సహా పలువురు ఇతర పార్టీల ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఆందోళనలో భాగంగా తిరుచ్చి శివ మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ పక్రియకు బదులుగా ప్రత్యామ్నాయాన్ని చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మండిపడ్డారు.రాజ్యాంగం ప్రకారం.. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు 2026లో జరగనుందని అన్నారు. 42వ సవరణ మరియు 84వ సవరణల ప్రకారం.. జనాభా నియంత్రణ పురోగతిని పరిగణించాల్సి వున్నందున 25 సంవత్సరాల తర్వాత చేపట్టాలని నిర్ణయించారని అన్నారు. ఆ ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే.. తమిళనాడు సహా అన్ని దక్షిణాది రాష్ట్రాలు ప్రతికూలంగా ప్రభావితమవుతాయని పునరుద్ఘాటించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాన్ని రూపొందించాలని అభ్యర్థిస్తున్నామని అన్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే తమిళనాడు సహా పలు రాష్ట్రాలు చాలా సీట్లను కోల్పోవలసి వుంటుందని అన్నారు. తమిళనాడు 39 సీట్ల నుండి 31కి, కేరళ 20 నుండి 12కి పడిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు 30 నుండి 40కి పెరుగుతాయని, దీంతో పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలు సమాన ప్రాతినిథ్యాన్ని కోల్పోతాయని అన్నారు.

## సిఎం ఆమరణ దీక్ష చేయాలి

### మీడియాతో కెటిఆర్ చిట్‌చాట్

**బిసి రిజర్వేషన్ల చట్టం కోసం చిత్తశుద్ధిఉంటే**

**జంతర్ మంతర్‌లో దీక్షకుకూర్చోవాలి**

**టిడిఆర్ బాండ్లవ్యవహారంలో భారీ కుంభకోణానికి**

**సిఎం రేవంత్ తెరలేపబోతున్నారు**

**ముఖ్యమంత్రి చుట్టూ నలుగురురియల్ ఎస్టేట్ బ్రోకర్లు**

**బిజెపిసోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలోతక్కువ**

**ఫార్ములా కేసులో మళ్లీనన్ను విచారణకు పిలుస్తారు**

**అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజరవుతారు**

**రేవంత్‌స్థాయికి మేం చాలు**



## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**● తొలిరోజు గవర్నర్ ప్రసంగం**

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**



## పంటలపై అసత్య ప్రచారం

### కలెక్టర్లు, ఎస్‌పిలతోమంత్రులు ఉత్తమ్, తుమ్మల,సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

**విద్యుత్ సరఫరాకు ఢోకాలేదు**

**మోటార్లు కాలిపోతున్నాయని,బోర్లు ఎండిపోతున్నాయని కొన్నిశక్తుల దుష్ప్రచారం**

**అధికారయంత్రాంగం రైతులతోసమన్వయం చేసుకోవాలి,**

**తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి సాగు నీటి కొరత లేకుండాచూడండి**



# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం



. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంఎల్ఎలు, సిపిఐ నేతలు హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ తరపున దాసోజు శ్రవణ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు. సోమవారం(మార్చి 10)తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్, బిఆర్ఎస్‌తో పాటు సిపిఐ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో సోమవారం ఆయా పార్టీల ఎంఎల్‌సి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. రాష్ట్రంలో ఐదు ఎంఎల్ఏ కోటా ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 20న ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 29తో ఎంఎల్ఏ కోటాలోని 5 ఎంఎల్‌సి స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. కాగా, ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎంఎల్ఎల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎంఎల్ఏ సంతకం లేకుండా నామినేషన్ వేశారు. మంగళవారం(మార్చి 11) అధికారులు నామినేషన్లను పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అభ్యర్థులు అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.

# పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యంతో 540 మంది బందీలకు విముక్తి

హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:** ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ప్రయత్నం ఫలించింది. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మంది ఉన్నారు. వీరందరినీ 270 మంది చొప్పున రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేయగా సోమవారం 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్ మై సోట్ నుంచి ఢిల్లీకి చేరుకుంది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుందని బండి సంజయ్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వీరిలో కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు చేపట్టారు. భారత విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది.



# ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు వెలువరించిన నల్గొండ కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసుతో తమకు సంబంధం లేదని అమృత బాబాయి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తనకు ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న మారుతిరావు (అమృత తండ్రి) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. 2018లో సెప్టెంబరు 14న మిర్యాలగూడలో ప్రణయ్ హత్య జరిగింది. తన కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న కసితో మారుతిరావు సుపారీ ఇచ్చి ప్రణయ్ ను హత్య చేయించాడు. కాగా , ఈ కేసు విచారణలో న్యాయస్థానం సమగ్రంగా వ్యవహరించింది. ప్రాసిక్యూషన్ తరపున 78 మంది సాక్షులను విచారించింది. వీరిలో 17 మంది సైంటిఫిక్ అధికారులు నిందితుల మొబైల్ ఫోన్లను విశ్లేషించి, నేరం జరిగిన తర్వాత, ముందు నిందితుల మధ్య సంబంధాలను నిర్ధారించారు. జ్యోతి హాస్పిటల్ వద్ద నమోదైన సీసీ కెమెరా దృశ్యాలు కేసులో కీలక ఆధారంగా మారాయి. అమృతవర్షిణి, ప్రణయ్ కుమార్ తల్లి ప్రేమలత ఇచ్చిన వాంగ్మూలం కూడా ఈ కేసులో కీలకంగా నిలిచింది. నిందితుడు సుభాష్ కుమార్ శర్మను వారు గుర్తించడం కేసును ఛేదించడానికి ఉపయోగపడింది. కేసులో సహకరించిన దర్యాప్తు అధికారులు, సిబ్బందిని న్యాయస్థానం అభినందించింది. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు నిందితులకు బెయిల్ రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దర్యాప్తు అధికారులు నిందితులు తలదాచుకున్న హోటల్స్, లాడ్జీలలోని రికార్డులను సేకరించారు. ప్రతి సాక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టుకు సమర్పించారు.

# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన

**సిఎస్ శాంతికుమారి**



హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివా లయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ. యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టి నా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా

హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా రావటానికి తానే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు. అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

# పంటలపై అసత్య ప్రచారం

హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:** రైతన్నల చేతికొచ్చిన పంటలను కాపాడేందుకు జిల్లాల్లో యం త్రాంగం సమన్వయంతో పనిచేయాలని మంత్రు లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లు, వ్యవసాయ, సాగునీరు, విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా కూడా విద్యుత్ సరఫరాకు డోకా లేదని, నీటి వనరుల కొరతలేకుండా చూడాలని, కొందరు వ్యక్తులు, కొన్ని శక్తులు చే సే అసత్య ప్రచారాలను గుర్తించి ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, ప్రజలకు, రైతాంగాన్ని ఆందోళనకు గురిచేసే సంఘటలకు కారకులను గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడా గోప్యతలేకుండా క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాలు బాహ్య ప్రపంచానికి వివరించాలని, చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమనే విషయాన్ని గుర్తించాలని నీటి పారుదల శాఖ మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చే శారు. సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువగా వస్తున్నాయని, ఈవిషయంలో నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ పంట మరో పక్షం రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమని తెలిపారు. బోర్లు ఎండి పోవడమో,మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయని అలాంటివాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు లోబడి రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నిఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుంచి రంగనాయక సాగర్ కు 1.5 టి.ఎం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.

-------------

# సిఎం ఆమరణ దీక్ష చేయాలి

హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:** టిడిఆర్ బాండ్ల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెరలేపబోతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టే ట్ బ్రోకర్లు ఉన్నారని, వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని అన్నారు. 1947 నుం చి దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బులు సం పాదించడానికి అత్యధిక మార్గాలు తెలిసింది రేవం త్ రెడ్డి మాత్రమే అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రికి ఇంత స్థాయిలో డబ్బులు సం పాదించడం తెలియదేమో అని వ్యాఖ్యానించారు. టిడిఆర్ బాండ్ల విషయంలో రేవంత్ రెడ్డి కొత్త తరహా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ హయాంలో జిహెచ్ఎంసిలో 400 ఎకరాల భూమి టిడిఆర్ ద్వారా సేకరించామని, ఇప్పుడు సిఎంకు చెందిన నలుగురు వ్యక్తులు హైదరాబాద్‌లో విచ్చలవిడిగా టిడిఆర్‌ను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పె రిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని పే ర్కొన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఎంఎల్‌సి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ఎల్‌పి కార్యాలయంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి అ భ్యర్థి దాసోజు శ్రవణ్, ఇతర పార్టీ నేతలతో కలిసి కెటిఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా కెటిఆర్ పలు అంశాలను ప్రస్తావించారు. దాసోజు శ్రవణ్‌ను 2023లోనే కెసిఆర్ ఎంఎల్‌సిగా నామినేట్ చేస్తే అప్పుడు గవర్నర్, బిజెపి నేతలు ఆపారని పేర్కొన్నారు. పట్టుబట్టి బిజెపి ఆపిందని అన్నారు. ఇప్పుడు తిరుగులేని సమాధానంతో కెసిఆర్ ఎంఎల్ఎ కోటాలో అవకాశం కల్పించారని తెలిపారు. ఆయన గతంలో టిఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎంఎల్‌సి అయ్యేవారని చెప్పారు. ఎంఎల్ఎల భేరసారాలకు అవకాశం ఇవ్వకూడదని ఉద్దేశంతోనే అదనపు అభ్యర్థిని ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో నిలపలేదని తెలిపారు. గతంలో కాంగ్రెస్ చేసినట్లుగా



ఎంఎల్ఎలను కొనుగోలు చేసి పదవులు దక్కించుకోవాలని దుర్మార్గపు ప్రయత్నం తమ పార్టీ విధానం కాదని స్పష్టం చేశారు అందుకే ప్రస్తుత రాజకీయ పరిణామాలు సభలో ఉన్న బలాల మేరకు ఒక అభ్యర్థిని నిలిపామని తెఇలపారు. టిడిఆర్‌పై సిఎం శ్వేత పత్రం విడుదల చేయాలి : రాబోయే రోజుల్లో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్(ఎఫ్ఎస్ఐ)ని నియంత్రిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఆ ప్రకటన తర్వాత ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడతారని కెటిఆర్ ఆరోపించారు. టిడిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి త్వరలో హైదరాబాద్ నగరంలో ఎఫ్ఎస్ఐ పైన పరిమితులు విధించబోతున్నారని, ఆలోగా హైదరాబాదులో ఉన్న టిడిఆర్ హక్కులను రేవంత్ రెడ్డి ముఠా కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇప్పుడు అతి తక్కువ రేట్లకు కొని ఎఫ్ఎస్ఐ పరిమితి విధించగానే డిమాండ్ పెంచి అవే టిడిఆర్ లని అత్యధిక రేటుకి అమ్ముకోబోతున్నారని ఆరోపించారు. టిడిఆర్ ఇన్‌సైడర్ కుంభకోణం ఇడి విచారణకు అర్హమైనదని చెప్పారు. బిజెపి నేతలు రేవంత్‌ను కాపాడుతున్నారని ఆరోపించారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 మార్చి 2025

# బొట్టు సినన్న జీవితమంతా ఉద్యమ ఆకాంక్షలతోనే కొనసాగింది..

## -ఎస్ ఎం హుస్సేని (ముజీబ్)



ప్రజావినికిడి, (నాంపల్లి):
టీఎన్జీవో రాష్ట్ర కోశాధికారి రామినేని శ్రీనివాసరావు(బొట్టు సినన్న) మృతి పట్ల టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యాలయ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు వారి స్వగృహంలో పార్థివ దేహానికి పుష్పగుచ్ఛం వేసి నివాళుల ర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు ముత్యాల సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ టీజీవోల అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, టీఎన్జీవో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ బొట్టు శీనన్న జీవితమంతా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలతోటే కొనసాగిందని వారు లేని ఉద్యమాన్ని ఊహించుకోలేమని అన్నారు.ఉద్యోగుల హక్కుల సాధన ఉద్యమాలతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊతమిచ్చిన బొట్టు శ్రీనన్న అకాల మరణం తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వారి మృతి టీఎన్జీవో కేంద్ర సంఘానికి తీరని లోటని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు శ్రీనన్న అమరుడుగా ఉంటాడని వారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# పవర్ టెక్ ట్రాన్ ఫార్మర్ ఎం.డి పైడిపల్లి స్వామిగౌడ్ ను సత్కరించిన " ఆదర్శకిరణం"మాస పత్రిక



**ప్రజావినికిడి, (ముషీరాబాద్) :** "ఆదర్శకిరణం" మాస పత్రిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని త్యాగరాయ గాణ సభలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 450 కోట్ల టర్నోవర్ తో విజయవంతంగా 280 మంది సిబ్బందితో నడుస్తున్నచింతల్, గాంధీనగర్ లోని పవర్ టెక్ ట్రాన్స్ ఫార్మర్స్ ఎం.డి. పైడిపల్లి స్వామి గౌడ్ ను"ఆదర్శ కిరణం" మాస పత్రిక సంపాదకులు వంగాల సుజాత,బాలరాజ్ గౌడ్ లు ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ, మహిళలకు జాతీయ బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎన్నో స్కీంలను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. వాటిని ప్రతి బ్యాంకుకు మహిళలు వెళ్ళి విచారించి బ్యాంకు స్కీంల ద్వారా ప్రయోజనం పొందాలని సూచించారు. మహిళలు స్వశక్తితో ఎవరిపై ఆధారపడకుండా ఎదగాలని హితవు పలికారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆకాక్షించారు. తాను "పవర్ లైన్ ఎనర్జీ సొల్యుషన్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనే "సోలార్ పవర్ లైన్ నూతన ప్రాజెక్టును ఉగాది నుండి ప్రారంభిస్తున్నానని తెలిపారు.కరెంటు విద్యుత్తు సోలార్ విద్యుత్ ద్వారా "ఆదర్శకిరణం"మాస పత్రిక సోలార్ విద్యుత్ ను తక్కువ ధరకే సప్లై చేయడం జరుగుతుందని ఇలాంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యకు చేయూతనిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వందనం..!

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి...



ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించడానికి యంగ్ ఇండియా గురుకుల పాఠశాలలకు 11వేల కోట్లు కేటాయించడం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం.ఇందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం లో యంగ్ ఇండియా గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు కేటాయించడం హర్షనీయం అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సావిత్రి భాయి పూలే 128 వ వర్దంతి సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సోమవారం సావిత్రి భాయి పూలే 128 వ వర్దంతి సందర్భంగా సోమవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి,అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,టంగుటూరి నాగరాజు,రుద్ర యాదగిరి నేత,విజయ్ భాస్కర్ రెడ్డి,సతీశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి..

## రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్,హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.
వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి.
అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి.ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు.వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి.ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.

# విద్యకు 15% కేటాయింపును కొనసాగించాలి..

## జై స్వరాజ్ పార్టీ డిమాండ్.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మార్ల ఆంజనేయులు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలని జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మార్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. త్వరలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.
"పేదరిక నిర్మూలనకు విద్య కీలకం. నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తే సమాజంలో విప్లవాత్మక మార్పులు సంభవిస్తాయి.కానీ, పెట్టుబడిదారీ వర్గ పాలకులు కావాలనే ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ,ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నారు.ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అతీతుడు కారు అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ప్రాథమిక స్థాయి నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, గత ప్రభుత్వం విద్యకు కేవలం 6.6% మాత్రమే బడ్జెట్ కేటాయించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం 15% కేటాయిస్తామని చెప్పినా,2024-25 బడ్జెట్లో 7.6% మాత్రమే కేటాయించడం నిరాశాజనకమన్నారు.
"విద్యా నేషనల్ పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్లో తెలంగాణ 36 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35వ స్థానానికి పడిపోయింది. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు సిబ్బంది కొరత,మౌలిక వసతుల అభావం, పరిశోధన నిధుల లోపంతో తీవ్రంగా నష్టపోతున్నాయి.ఇది పేద,బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్పై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను మెరుగుపరిచేందుకు, పేదలకు సమానమైన విద్యా అవకాశాలు కల్పించేందుకు తగిన నిధులు కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్లో కనీసం 15% విద్యకు కేటాయించాలని జై స్వరాజ్ పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

# గ్రూప్-1 మార్కులు వెల్లడి

### టిజిపిఎస్సి వెబ్సైట్లో మెయిన్స్ నేడు గ్రూప్2 ఫలితాలు

హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:**
రాష్ట్రంలో గ్రూప్- 1 పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రొవిజినల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్సి) విడుదల చేసింది. టిజిపిఎస్సి కార్యాలయంలో సోమవారం కమిషన్ సభ్యులతో కలిసి చైర్మన్ బుర్రా వెంకటేశం గ్రూప్1 మెయిన్స్లో పేపర్ల వారీగా అభ్యర్థులు పొందిన మార్కుల జాబితాను విడుదల చేశారు. గత ఏడాదిలో జరిగిన గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరయ్యా రు.టిజిపిఎస్సి అధికారిక వెబ్సైట్లో అభ్యర్థులు తమ టిజిపిఎస్సి ఐడీ, మెయిన్స్ హాల్టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను ఈ నెల 16 సాయంత్రం 5 గంటల వరకు డౌన్లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్లో సాధించిన మార్కుల షీట్లను డౌన్లోడ్ చేసుకొని రిక్రూట్మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని కమిషన్ సూచించింది.
గ్రూప్ 1 మెయిన్స్లో అభ్యర్థులు తమ మార్కుల రీకౌంటింగ్కు దరఖాస్తు చేసుకునేందుకు టిజిపిఎస్సి అవకాశం కల్పించింది. అభ్యర్థులు టిజిపిఎస్సి వెబ్సైట్లో సోమవారం(మార్చి 10) నుంచి ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఒక్కో పేపర్కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్సైట్లో ఉంచుతారు. తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసి.. దాని ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్కు పిలవనున్నారు. నోటిఫికేషన్లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టిజిపిఎస్సి సూచించింది. మార్కుల షీట్లు డౌన్లోడ్, రీకౌంటింగ్ దరఖాస్తుకు సంబంధించి ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే.. అభ్యర్థులు 040 - 23542185/040- 23542187 లేదా helpdesk@tspsc.gov.in ద్వారా సంప్రదించవచ్చని సూచించింది.



నేడు గ్రూప్ 2 జిఆర్ఎల్ విడుదల
షెడ్యూల్ ప్రకారం మంగళవారం గ్రూప్ 2 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి) ప్రకటించనున్నది. ఆ తర్వాత ఈనెల 19 వరకు గ్రూప్- 3 సహా ఇతర పరీక్షల ఫలితాలను వెల్లడించనున్నట్లు కమిషన్ తెలిపింది. ఈనెల 14న గ్రూప్- 3 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేస్తారు. వీటితో పాటుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈనెల 17న, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల జనరల్ ర్యాంకింగ్ జాబితా ఈనెల 19న ప్రకటించనున్నారు. రాష్ట్రంలో 563 గ్రూప్- 1 ఉద్యోగాలు, 783 గ్రూప్ -2, 1,365 గ్రూప్ -3 పోస్టులతో పాటు 581 వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు గతంలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# విద్యార్థులపై దయలేని కాంగ్రెస్ ప్రభుత్వం

## రేవంత్‌రెడ్డిలో మచ్చుకైన మానవత్వం లేదు -గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్,**మార్చి 10ప్రజావినికిడి:**
విద్యార్థుల పట్ల దయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు. గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య చక్రం అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని అన్నారు. కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా అసహ్యం చుకుంటున్నారని అనానారు. ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హోంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే అని కేటీఆర్ అన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు

# రైతుల ఆత్మహత్యా యత్నం..

**పెట్రోల్ బాటిల్తో రైతుల ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం..**

**రైతులను అడ్డుకున్న ఆదిభట్ల పోలీసులు..**

**రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా రైతుల భూములు తీసుకునే ప్రయత్నం..**

**రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రైతుల భూములు తీసుకునేందుకు కుట్ర..**

**రైతుల పట్టా పొలంలోకి వెళితే ఆదిభట్ల పోలీసులు బెదిరింపులు..**

**మాకు న్యాయం చేయకపోతే రైతులందరూ ముకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటాం**

**రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు పట్టించుకోని వైనం**

**రైతులకు న్యాయం చేస్తామన్న ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడం ఏంటి**

**ఫోర్త్ సిటీ రోడ్డుకు రైతుల భూములు స్వాధీనం చేసుకునే కుట్ర ఎందుకు**

**రైతుల న్యాయం చేయమని గట్టిగా ప్రశ్నిస్తే అడ్డుకుంటున్న ఆదిభట్ల పోలీసులు**

**తక్షణమే రైతులకు న్యాయం చేసే విషయంలో కేఎల్ఆర్ జోక్యం చేసుకోవాలి**

**మాకు న్యాయం చేయాలంటూ పోలీసుల కాలం మీద పడ్డ రైతులు**



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కొంగర రావిరాల (కొంగర కుర్దూ) గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 13 గల రైతుల పట్టా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న భూమిలో ఇటీవల ప్రభుత్వం సర్వే ప్రకారం 13 నెంబర్ మీదుగా ఫోర్త్ సిటీ కోసం 300 ఫీట్ల రోడ్డు వేయుటకు ప్రభుత్వం సర్వే చేసి రైతులకు ఎలాంటి హామీలు ఇవ్వకుండా మా అనుమతి లేకుండా మా వ్యవసాయ భూమిలో ఉన్న వరి, కూరగాయల పొలంలోకి వచ్చి రోడ్డు సంబంధించిన పనులు చేస్తున్నారు మేము పోయి అడిగితే మమ్మల్ని మా పొలంలో నుండి బయటకు గెంటివేశారు. మాపంట పొలాలు కు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమి లాక్కుంటున్నారు. ఆవేదనతో రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎదుట పెట్రోల్ బాటిల్తో ఆత్మహత్యం చేశారు. పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని లేకపోతే రైతులందరం ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. రావిరాల గ్రామానికి చెందిన రైతులు కాసుల బాలరాజు,గున్నాల నరసింహ,కాసుల సుధాకర్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకునే ప్రయత్నించారు. ఆదిభట్ల పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కందుకూరు ఫోర్త్ సిటీ 300 ఫీట్ల రోడ్డు కోసం మా పొలం నుండి రోడ్డు వేస్తున్నారు. అయితే రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా పొలంలో కడిలు నాటి మా పొలంలోకి మమ్మల్ని రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని పొలంలోకి పోతే ఆదిభట్ల పోలీసులు బెదిరిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాకు నష్టపరిహారం చెల్లించకుండా ఎందుకు సర్వే చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని న్యాయం జరగకపోతే మూకుమ్మడిగా రైతుల అందరం ఆత్మహత్య చేసుకుంటామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉందని తెలంగాణ ప్రభుత్వం పోలీసులతో రైతులను వేధిస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కెఎల్ఆర్ జోక్యం చేసుకోలే వెంటనే రైతులకు న్యాయం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.








**కరీంనగర్ జిల్లాలోని వేములవాడ లో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్.. గౌడ సంఘాల నేతలతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):
అనంతరం శ్రీ రాజరాజేశ్వరిస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు వేదాశీర్వచనం పొందడం జరిగింది. అనంతరం శ్రీ రాజరాజేశ్వరగౌడ చారిటబుల్ ట్రస్ట్ లో హెూమం పూజా ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.



## ఘనంగా సావిత్రిబాయివర్ధంతి



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్మెట్ మండలంలో సోమవారం రోజు నవనీత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే అరుణ ఎండి పై మీద పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల,వేసి ఆమె కు,ఘన నివాళి,అర్పించడం జరిగింది వారు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆశయాలను నెరవేర్చాలని చదువుల తల్లి మహిళలకు చదువు కావాలని వాడవాడలా తిరిగి మహిళలు చదువుకోవాలని కృషిచేసిన సావిత్రిబాయి ఆశయాలను నెరవేర్చాలని ఆమె ఎన్ని ఇబ్బందులు వచ్చినా మహిళల చదువుకై అనేక కృషి చేశారు వారికి నివాళి అర్పించే కార్యక్రమంలో మెట్టు నాయకులు సుజాత దేవమ్మ కవిత గౌసియా,నాగమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల పోటీల వలన క్రీడాకారుల నైపుణ్యాలు మెరుగవుతాయి..

**రేగడి చిలకమర్రిలో రేగడి చిలకమర్రి ప్రీమియర్ లీగ్ ప్రారంభం..**

**ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



**ప్రజావినికిడి,(కొందుర్గు):**
క్రీడల పోటీల వలన క్రీడాకారులలోని నైపుణ్యాలు మెరుగవుతాయని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గ్ మండలం లోని రేగడి చిల్కమర్రి గ్రామంలో రేగడి చిల్కమర్రి ప్రీమియర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభమైనవి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడ నిర్వాహకులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడల్లో పాల్గొనడం వలన,క్రికెట్ క్రీడను ఆడడం వలన క్రీడాకారులు శారీరక దృఢత్వం పెరిగి, మానసిక సంతులన కలిగి క్రీడాకారులలో ఆలోచన విధానం పెరుగుతుందని అన్నారు. క్రీడల పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి లోపల క్రీడా స్ఫూర్తిని రగిలించారు. ఈ కార్యక్రమంలో తో కొందుర్గు మండలం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ లు,బంధులాల్,టేకులపల్లి మోహన్ రెడ్డి,నరసింహారెడ్డి,ఖలీల్,ప్రేమ్ కుమార్,ఆంజనేయులు,ఉపసర్పంచ్లు కుమార్,యాదయ్య గౌడ్ మరియు,దర్గ రాంచెంద్రయ్య,హరిశ్వర్ రెడ్డి,శేఖర్, కిరణ్,వీరేందర్ రెడ్డి,వేణు,శ్రీకాంత్,సందీప్,పి. శేఖర్,సత్యం,పెర్మల్ రెడ్డి,రాములు, ఉమెంతల్ క్రిష్ణ,నర్సిములు, శ్రీకాంత్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల కోసం ప్రవేశ పెట్టిన పథకాల పై

# ఆర్భాటం తప్ప సమీక్ష ఏదీ

**సుధారాణి**
**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ...**




ప్రజావినికిడి,(హైదరాబాద్):
భారత మహిళా సమాఖ్య.( ఎన్ )కె తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్ నగర్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా" బడ్జెట్ కేటాయింపులో మహిళల వాటా ఎంతా? " రౌండ్ టేబుల్ సమావేశం ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధారాణి హాజరు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పాలకులు మహిళల కోసం అనేక స్కీములు,సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ఆర్భాటంగా ప్రకటిస్తున్నారు. బడ్జెట్ సమావేశాలలో కేటాయింపులు చేసి వాటిపైన ఏ రకమైనటువంటి సమీక్ష నిర్వహించకపోవడం జవాబుదారితనం లేకపోవడం వలన మహిళలు నష్టపోతున్నారు. ప్రపంచంలో మొదటిసారిగా ఆస్ట్రేలియా 1984 జెండర్ బడ్జెట్ ను ప్రవేశపెట్టి నూతన వరవడిని సృష్టించడం జరిగింది. ఇప్పుడు స్వీడన్ ప్రవేశపెట్టిన జెండర్ బడ్జెట్ లో పథకాలకు సంబంధించి కేటాయింపులు,ఖర్చులు, సమీక్ష సమావేశాలు నిర్వహించి అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ ప్రపంచంలో అగ్రగామిగా ఉన్నదని తెలిపారు. మనదేశంలో 49 మంత్రిత్వ శాఖలు ఉంటే కేవలము 5 శాఖలు మాత్రమే ఆయా రంగాలలో కేటాయించిన బడ్జెట్ వివరాలు,మహిళాఉద్యోగులకు సంబంధించి అదేవిధంగా మహిళా సంబందించిన పథకాల గురించి రిపోర్ట్ తయారు చేసుకున్నారు తప్ప మిగతా డిపార్ట్మెంట్ లు ఏవి కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భేటీ పడావో బేటి బచావో పథకం ద్వారా కేటాయించినట్ బడ్జెట్ లో 70 శాతం నిధులు ప్రచారానికి ఖర్చు పెట్టారు.. గ్రామీణ ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడం మూలంగా కోట్లాదిమంది ప్రజలు ఉపాధి అవకాశాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. మహిళలపై అత్యాచారాలు అరికట్టడానికి తీసుకువచ్చిన నిర్భయ చట్టం అమలుకు కేటాయించిన బడ్జెట్ ను వివిధ రంగాలకు దారి మళ్లించారని అనేక నివేదికలు తెలుపుతున్నాయి. ఐక్యరాజ్యసమితి ఐదు శాతం జీడీపీలో ఆయా దేశాలు ఖర్చు చేయాలని ఆదేశాలున్నప్పటికిని మన ప్రభుత్వం కేవలం ఒక్క శాతం మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు.

### మహిళలు పిల్లలను కనే యంత్రాలు కాదు.

**డా.రజనీ**
**డబ్ల్యూ ఎన్ ఎఫ్ ఐ జాతీయ ఉపాధ్యక్షురాలు**

మత,ప్రాంతీయ రాజకీయాల కోసం ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు జనాభాను పెంచుకోవాలని దానికి మహిళలు పెద్ద సంఖ్యలో పిల్లల్ని కనాలని మాట్లాడటం బాధ్యతారాహిత్యం. సమస్యలకు పరిష్కారం వెతకలేని పాలకులు ఇటువంటి ప్రకటనలు ఇవ్వడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళాపురం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ పావని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎన్ జ్యోతి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నళిని రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమిద, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హైమావతి, అరుణ కళమ్మ , చందన,సుజాత, విజయ లక్ష్మి,దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్వర్మ

**యాదగిరిగుట్ట,,మార్చి 10ప్రజావినికిడి:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగశాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ప్రభుత్వ సేవల్లో వంద శాతం నాణ్యత

## ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు -రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాలపై చంద్రబాబు సమీక్ష

**అమరావతిమార్చి 10ప్రజావినికిడి:** : ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్దిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన రిపోర్టులపై సమీక్ష చేశారు. పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అదేశాలు ఇచ్చారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు. మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలుఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధానమిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా..దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.చెత్త సేకరణఅదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీనుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని..వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.రెవెన్యూ సేవలురెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు



ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిదేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని....క్యూలైన్ల నిర్వహణతో పాలు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని...స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు...వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని.... వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్క్ ఫ్రం హోంపై సర్వేరాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు. ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పని స్టేషన్ సెంటర్ల ఏర్పాటుకు ఉన్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థ్యం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసులపైనా సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం 200 రకాల సేవలు వాట్సాప్ ద్వారా అందుతున్నాయని అధికారులు వివరించారు. డిజిటల్ లిటరసీ ట్రైనింగ్ జరగాలని, అన్ని సేవలు ఆ÷-లనైన్‌లో ఇస్తున్నారనే సమాచారం ప్రజలకు చేరాలని సీఎం అన్నారు. తద్వారా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని, అవినీతిని నివారించవచ్చని సీఎం అన్నారు. డ్రోన్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునే విధానంపైనా అధికారులు దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ విధుల్లో సిబ్బందిని తగ్గించి డ్రోన్ ద్వారా పర్యవేక్షించే పరిస్థితి రావాలన్నారు. అదే విధంగా పారిశుధ్య పనుల్లో కూడా డ్రోన్ వాడకాన్ని మెరుగుపరచాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో ఎఫెక్టివ్‌గా పనిచేసి మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నప్పుడు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం అన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

### టిడిపి నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు
### బిజెపి నుంచి సోము వీర్రాజు నామినేషన్
### హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు

**అమరావతి,మార్చి 10ప్రజావినికిడి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరఫున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజెపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో





మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజేపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి ,రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు



హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజేపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి



**ఆదిలాబాద్,మార్చి 10ప్రజావినికిడి::** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు లాలిత్య చక్రం 9వ తరగతి చదువుతున్నది. ఆదివారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిద్రపోయింది. ఉదయం విద్యార్థులంతా నిద్రలేచినప్పటికీ ఆమె.. మేల్కొనకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో విగతజీవిగా మారిన లాలిత్యను చూసిన ఉపాధ్యాయులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ భీమేష్ వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోథ్ దవాఖానకు తరలించారు. కాగా, లాలిత్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే అనారోగ్యంపై పాఠశాల సిబ్బంది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

..............................................................................

# మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

### నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్,మార్చి 10ప్రజావినికిడి:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు నాటి సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని.. నిర్భంధాలకు ఎదురొడ్డి.. అరెస్టులను ఎదురించి.. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వివిధ పోరాట రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'మిలియన్ మార్చ్'తో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడ్డ సందర్భమని హరీశ్‌రావు అన్నారు. ఆంక్షల పద్మవ్యూహాన్ని బద్దలుకొట్టుకుని లక్షలాదిగా జనం తరలివచ్చారని గుర్తుచేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమ ప్రస్థానంలో అదో కీలక ఘట్టమని వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన అసలు సిసలు ప్రజా విప్లవమని అన్నారు. ఆంక్షలు, నిర్బంధాల కట్టడిని చిత్తడి చేసి జలమార్గం గుండా టాంక్ బండ్ చేరుకొని, మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఆ అపురూప దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ముందు కదలాడుతున్నాయని చెప్పారు. నాటి ఉద్యమ పోరాటాలు ఇంకా రగిలిస్తూనే ఉన్నాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చూపిన తెగువకు, పోరాటానికి సెల్యూట్ అని అన్నారు. ప్రాణాలు సైతం అర్పించిన అమరులకు జోహార్ తెలిపారు.

..............................................................

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులు యథాతథం

### గతంలో ఉన్న విధాన్నే కొనసాగిస్తామన్న నారాయణ
### మంత్రలు కమటి సమావేశంలో పలు అంశాలపై చర్చ

**అమరావతి,మార్చి 10ప్రజావినికిడి:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేసే భూకేటాయింపుల విషయంలో గతంలో ఉన్న విధానాన్నే కొనసాగిస్తామని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, కందుల దుర్గేశ్ సమావేశానికి హాజరయ్యారు. భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 'గతంలో 131 మందికి భూములు కేటాయించాం. వాటిలో 31





సంస్థలకు చేసిన కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాం. రెండు సంస్థలకు గతంలో కేటాయించిన విధంగా కాకుండా వేరే చోట కేటాయింపులు చేయాలని నిర్ణయించాం. 16 సంస్థలకు స్థలంతోపాటు పరిధిని మార్చాం' అని మంత్రి తెలిపారు.'201419లో రాజధాని నిర్మాణం కోసం రైతులు దాదాపు 34వేల ఎకరాలు ఇచ్చారు. రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచాం. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణాలు కూడా చేపట్టాం. సుమారు రూ.9వేల కోట్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతా మారిపోయింది. కక్ష సాధింపుతో మూడు ముక్కలాటలాడి రాజధాని నిర్మాణాన్ని పక్కన పడేశారు. ఏపీ రాజధాని అమరావతే అని ఎన్నికలకు ముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్పడంతో అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వంలో మేం దీనిపై దృష్టి సారించాం. దాదాపు 8 నెలలు కష్టపడి అనేక న్యాయపరమైన చిక్కులను పరిష్కరించాం. రూ.48 వేల కోట్లకు టెండర్లు పిలిచాం. వాటిని ఓపెన్ చేశాం. రెండు రోజుల్లో అగ్రిమెంట్ పక్రియ కూడా పూర్తవుతుంది. ఆ వెంటనే ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయి' అని మంత్రి తెలిపారు.

-------



# కీర్తి సురేష్‌ను భయపెట్టిన పాత్ర ..!

కేరళలో పుట్టినప్పటికీ తమిళ్‌లో ఎక్కువ సినిమాలు చేసి తమిళ ముద్దుగుమ్మ అనిపించుకున్న కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. సుదీర్ఘ కాలంగా ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో కీర్తి సురేష్ చాలా ఆనందంగా ఉంది. కోలీవుడ్‌లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. మరో వైపు బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌ను సైతం అక్కడ చేస్తుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి క్రేజ్, డిమాండ్ ఉంది. ఇంతగా బిజీగా ఉన్న సమయంలో కీర్తి సురేష్ పెళ్లి చేసుకోవడంను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. మరో ఐదేళ్లు ఆగిన తర్వాత పెళ్లి చేసుకుని ఉంటే కెరీర్‌లో చాలా సాధించి ఉండేవారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన కెరీర్‌లో అత్యంత కఠినమైన సమయం ఏంటని, తన కెరీర్ మొత్తం మీద షూటింగ్ చేస్తున్న సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సినిమా ఏంటి అనే విషయాలపై కీర్తి సురేష్ స్పందించింది. తెలుగులో నటించిన మహానటి సినిమా సమయంలో కీర్తి సురేష్ తీవ్రమైన ఒత్తిడికి గురి అయిందట. మహానటి సావిత్రి పాత్రను తాను పోషించగలనా అనే అనుమానం వ్యక్తం చేసిందట. ఎంతో మంది చేయలేం అంటూ తిరస్కరించిన తర్వాత కీర్తి సురేష్ ఛాలెంజ్‌గా తీసుకుని సావిత్రి పాత్రలో నటించింది. సినిమాలో అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ అవార్డును సైతం సొంతం చేసుకుంది. మహానటి సినిమాలోని కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా ఆ సినిమా కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో కీర్తి సురేష్ కి మంచి డిమాండ్ పెరిగింది. ఇండస్ట్రీలో కీర్తి సురేష్ అంటే ఓ బ్రాండ్ అనే స్థాయిలో మహానటి సినిమా ఆమెకు పేరు తెచ్చి పెట్టింది. ఆ సినిమా కారణంగా చాలా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు కీర్తి సురేష్ వద్దకు వచ్చాయి. అందులో కొన్నింటికి ఓకే చెప్పిన కీర్తి సురేష్ ఆ సినిమాల్లోనూ తన నటనతో మెప్పించింది. కీర్తి సురేష్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్ల కోసం వెయిట్ చేస్తుంది. మరో వైపు కోలీవుడ్‌లో మాత్రం క్రమం తప్పకుండా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

# కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శ్రీలీలకు చిరు సత్కారం



మెగాస్టార్ చిరంజీవి ఉమెన్స్ డే సందర్భంగా తన చెల్లెళ్లు మాధవి రావు, విజయ దుర్గ, తల్లి అంజనీదేవి, భార్య సురేఖతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ తనతో పని చేసిన హీరోయిన్లతో పాటూ ప్రతీ ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కూడా చిరంజీవిని కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అందరికీ షాకిచ్చింది. ప్రస్తుతం విశ్వంభర షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతుంది. అదే స్టూడియోలో మరో షూటింగ్ లో ఉన్న శ్రీలీల, చిరంజీవి అక్కడే ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన్ను కలవడానికి విశ్వంభర సెట్స్ కు వెళ్లింది. ఆ రోజు ఉమెన్స్ డే కావడంతో చిరంజీవి అక్కడే శ్రీలీలను శాలువా కప్పి సన్మానించి దుర్గాదేవి ప్రతిరూపమున్న శంఖాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలీలనే సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఓజీ శంకర్ దాదా ఎంబీబీఎస్ అంటూ మెగాస్టార్ తో దిగిన ఫోటోలను షేర్ చేసింది శ్రీలీల. మెగాస్టార్ ఆమెకు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో సంబరపడిపోయిన శ్రీలీల, సెట్స్ లో తాను తిన్న రుచికరమైన ఉప్మా మరియు దోసెల గురించి కూడా ప్రస్తావించింది. ఉమెన్స్ డే రోజున చిరంజీవి గారు తనకు ఇచ్చిన బహుమతి చాలా ప్రత్యేకమని శ్రీలీల ఆ ఫోటోలను షేర్ చేస్తూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ సినిమా రిలీజ్ కు రెడీ గా ఉంది. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 28న రిలీజ్ కానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్ డిఫరెంట్ గా జరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. దీంతో పాటూ బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న ఆషికి3 కోసం కూడా శ్రీలీల రెడీ అవుతుంది. మొత్తానికి శ్రీలీల పలు ఇండస్ట్రీల్లో తన సత్తా చాటుతూ రోజురోజుకీ మరింత బిజీగా మారిపోతుంది.



# అందాల తారకు లక్కీ ఆఫర్

'హరిహర వీరమల్లు సినిమాలో పంచమి అనే పాత్రలో నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్ కూడా బాగానే ఉంటుందట. ఇప్పుడు నిధి అగర్వాల్‌కి మరో క్రేజీ ఛాన్స్ దొరికిందట. తమిళ హీరో సూర్య తెలుగులో ఎప్పుడు మంచి సినిమా చేస్తారా? అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆ సమయం ఇప్పుడు వచ్చేసింది. ఈ క్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పారు. ఏ గెటప్‌లు, సందేశాలు ఏమీ లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పారు. ఈ సినిమా జూన్ నుంచి ప్రారంభం కాబోతుంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందట. రెండో హీరోయిన్‌గా నిధి అగర్వాల్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సితార నాగవంశీ ఈ సినిమాకి నిర్మాత. అన్నట్టు ఈ సినిమాకు మెయిన్ హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ పాత్ర విషయానికి వస్తే.. ఆమె పాత్ర చాలా బలంగా ఉంటుందని, సినిమాలో ఆమెకి ఓ బ్యాక్ స్టోరీ కూడా ఉంటుందని తెలుస్తోంది.

# 'రామాయణ్' కీలక సన్నివేశాల చిత్రీకరణ



బాలివుడ్ స్టార హీరొ రణబర కపూర రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ రామాయణ్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజాగా ముంబైలో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా యష్ రణబీర్ కపూర్‌లపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక, తదుపరి షెడ్యూల్ వచ్చే వారం నుంచి ముంబైలోనే ప్రారంభించనున్నారు. ఆ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణంపై యుద్ధ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. దర్శకుడు నితేష్ తివారీ రామాయణం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే రెండవ భాగం 2027 దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందని తెలిసింది. ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్, లారా దత్తా వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఎలాగూ పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా రాబోతుంది కాబట్టి, అన్ని వర్గాల్లోనూ ఆసక్తి ఉంది.

# అఖిల్ స్ట్రాంగ్ లైనప్..



అఖిల్ అక్కినేని కెరీర్ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అప్‌డౌన్స్ చూస్తున్నాడు. అక్కినేని వారసుడిగా భారీ అంచనాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా, వరుస పరాజయాలు అతని మార్కెట్‌ను బాగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఏజెంట్ భారీ అంచనాల మధ్య విడుదలై, ఊహించని స్థాయిలో డిజాస్టర్ అవ్వడం అతనికి బిగ్ షాక్ లాంటిది. ఆ సినిమా తర్వాత అఖిల్ మళ్లీ పబ్లిక్ అప్పియరెన్స్‌లకు దూరంగా ఉంటూ, కొత్త సినిమాల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడనే టాక్ ఉంది. క్రియేషన్స్ బ్యానర్‌లో ఒక సినిమా, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో మరో సినిమా లైనప్‌లో ఉన్నాయి. అయితే వీటిలో ఏ సినిమా ముందు సెట్స్‌పైకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ప్రాజెక్ట్ వచ్చే ఏడాది జనవరిలో మొదలవ్వొచ్చని సమాచారం. కానీ ఇంకా ప్రీ-ప్రొడక్షన్ పనులు సరిగా స్టార్ట్ కాలేదు. %ఖఎ% క్రియేషన్స్ ప్రాజెక్ట్ కూడా పూర్తిగా లాక్ కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడు కొత్తగా అఖిల్‌కు మరో ఆసక్తికరమైన ఆఫర్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ స్వయంగా నాగార్జున, అఖిల్‌ను కలిసి ఒక కథ వినిపించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూరీ ఇటీవల లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. కానీ ఇప్పుడిప్పుడే తన రైటింగ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ మళ్లీ ట్రాక్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన కథ వినిపించడమే కాకుండా, ఇది అఖిల్‌కు సరైన మాస్ మేకోవర్ ఇస్తుందనే కాన్సెప్ట్‌తో ముందుకొచ్చాడట. ఈ మూడు సినిమాలే కాకుండా, మురళీ కిషోర్ అబ్బూరుతో చేయబోయే ప్రాజెక్ట్ గురించి కూడా బజ్ ఉంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందే ఈ సినిమాపై కూడా నాగార్జున ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు టాక్. అలాగే ఈ సినిమాను %ఖఎ% క్రియేషన్స్‌తో కలిసి నిర్మించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అఖిల్ కోసం మూడు కాకుండా నాలుగు ఆఫర్లు లైనప్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ స్థితిలో అఖిల్ ఏ ప్రాజెక్ట్‌ను ఫస్ట్ లాక్ చేయబోతాడనేది ఇప్పుడిప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. పూరీ జగన్నాథ్ ప్రాజెక్ట్ మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేయడం ఖాయం. క్రియేషన్స్ సినిమా ప్రొడక్షన్ పరంగా స్ట్రాంగ్‌గా ఉంటుందనేది మరో ప్లస్. అన్నపూర్ణ బ్యానర్‌లో మూవీ అయితే అఖిల్ కెరీర్ కు మరో బూస్ట్ లాంటిది. ఏది తీసుకున్నా, ఈసారి అఖిల్ ఓ హిట్ కొట్టి స్టాండర్డ్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, మూడు కాదు.. నాలుగు సినిమాలు లైనప్‌లో ఉన్నప్పటికీ, అఖిల్ ఏది మొదట సెట్స్‌పైకి తీసుకెళ్తాడనేది చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613